

## మూలాలు మర్చిపోతే భవిష్యత్ ఉండదు

- సనాతన ధర్మం శాశ్వతం
- దేశం,సర్వమతాలను ప్రతీఒక్కరూ గౌరవించాలి
- ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, భగవద్గీత ప్రచారకులు శ్రీ రాధా మనోహర్ దాస్ స్వామి
- దసరా రోజు అన్ని కుటుంబాలను ఒకేచోట కలపడం అభినందనీయం : జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్య లాల్
- ములుగులో వైభవంగా రావణాసురవధ కార్యక్రమం

2




# ప్రజాజ్యోతి

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

## వరంగల్

శనివారం 04-10-2025 పేజీలు : 5


# మొదలైన అభ్యర్థుల వేట

వరంగల్ :
స్థానిక సంస్థల ఎన్నికలు షెడ్యూల్ విడుదల కావ డంతో జడ్పీ చైర్మన్ పీఠాన్ని దక్కించుకునేందుకు ఆయా రాజకీయ పార్టీలు అభ్యర్థుల వేట మొదలు పెట్టాయి. పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పీఠం జనరల్ మహిళకు కేటాయించడంతో పోటీ తీవ్రంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. ఎస్సీ, బీసీ, జనరల్ స్థానాల్లో పోటీ చేసే మహిళలకు చైర్మన్ అయ్యేందుకు అవకాశాలు ఉన్నాయి. జిల్లాలో 14 మండలాలు ఉండగా, గ్రామీణ ప్రాంత మండలాలు 13 ఉన్నాయి. ఇటీవల ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే ఉద్దేశ్యంతో జీవో 9 జారీ చేసింది. ఈ జీవోను సవాలు చేస్తూ రెడ్డి జాగృతి సంఘం ప్రతినిధి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై ఈనెల 8న హైకోర్టు విచారణ జరపనున్నది. ఇది ఇలా ఉండగా, ప్రభుత్వం అదే జీవో ప్రకారం ఎన్నికలకు వెళ్ళేందుకు సన్నద్ధం అయ్యింది. ఆ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం మండల జిల్లా పరిషత్ ఎన్నికలతోపాటు గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూలు కూడా విడుదల చేసింది. షెడ్యూల్ విడుదలకు ముందే జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యు లకు రిజర్వేషన్లు ఖరారు చేశారు. ఎస్సీ ఎస్టీలకు 2011జనాభా ప్రాతిపదికన, బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది జరిపిన కుల గణన లెక్కల ప్రకారం, సవరణ చేసిన రొటేషన్ ప్రకారం రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఏ పార్టీ మెజార్టీ స్థానాలు సాధిస్తుందో ఆ పార్టీకి చెందిన మహిళ జడ్పీ చైర్మన్ కానున్నది. జిల్లా పరిషత్తు చైర్మన్ పదవిని దృష్టిలో పెట్టుకొని అధికార కాంగ్రెస్ పార్టీ సహా భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి నాయకులు అభ్యర్థుల వేటలో పడ్డారు. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గట్టి పోటీ ఇచ్చే విధంగా బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఎవరిని నిలబెడితే బాగుంటుందనే విషయమై అభ్యర్థుల వేటలో పడ్డారు. ఆయా పార్టీలు గెలుపు గుర్రాల కోసమే వేట ఆరంభించగా, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆపరేషన్ ఆకర్ష్‌కు తెర తీస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన నాయకులు అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్లు ఇస్తే ఆ పార్టీలో చేరేందుకు పలువురు నాయకులు సిద్ధం అవుతున్నారు. ఎన్నికల్లో ఇప్పటి వరకు తెర మీద లేనటువంటి నాయకులు ఆకస్మికంగా పుట్టుకు వస్తున్నారు. పార్టీ కోసం విరుద్ధంగా పని చేసిన నాయకులు తమకే టికెట్ వస్తాయని ఆశిస్తుం డగా, ఆకస్మికంగా తెరమీదకి వచ్చిన నాయకులు అడ్డుపడుతుండడంతో వారు కంగారు పడుతున్నారు. ఈ నేపథ్యంలో పార్టీలు ఎవరిని అభ్యర్థిగా నిలబెడతారో తెలియని పరిస్థితి నెలకొన్నది. ప్రధానంగా ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బీఆర్ఎస్, బీజేపీకి చెందిన నాయకులు అప్పుడే వ్యూహాలకు పదును పెడుతున్నారు. అయితే ఈనెల 8వ తేదీన హైకోర్టు తుది విచారణలో ఏమి తెలుస్తుందో అనే విషయమై కూడా కొందరు నాయకులు వేచి చూస్తామనే ధోరణితో ఉన్నారు. హైకోర్టు తీర్పు బీసీ రిజర్వేషన్లకు అనుకూ లంగా వస్తే ఆ మరుసటి రోజు నుంచే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్లు వెలువడనున్నాయి. దీంతో ఆయా రాజకీయ పార్టీలు ముందు జాగ్రత్తతో ఇప్పటి వరకు ప్రకటించిన రిజర్వేషన్ల ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేసే విషయంలో ఆచితూచి అడుగు వేస్తున్నారు. మొత్తం మీద జడ్పీ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు ఆయా పార్టీలు వ్యూహాలు పన్నుతున్నాయి.



# అంబరాన్నంటిన దసరా సంబరాలు

- రంగలీల మైదానంలో 66 అడుగుల రావణ ప్రతిమ దహనం
- ఆకట్టుకున్న బాణాసంచా వెలుగులు, సాంస్కృతిక కార్యక్రమాలు
- వేలాదిగా వచ్చిన ప్రజలతో కిక్కిరిసిన రంగలీలా మైదానం
- వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొండ సురేఖ, శాసనమండలి ఉపసభాపతి బండ ప్రకాష్, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహాత్ బాజ్ పాయి



వరంగల్‌సిటీ, అక్టోబర్03 (ప్రజాజ్యోతి):వరంగల్ నగరంలోని కరీమాబాద్ ఉర్సు గుట్ట రంగలీలా మైదానంలో గురువారం సాయంత్రం నిర్వహించిన రావణ వధ దసరా సంబరాలు అంబరాన్నంటాయి. వేలాదిగా తరలివచ్చిన ప్రజలతో రంగలీల మైదానం నిండిపోయింది. మైసూరు తర్వాత దేశంలోనే అత్యంత వైభవోపేతంగా రంగలీల మైదానంలో ..

మిగతా 4లో...

# శ్రీ భవానీ మాత శోభాయాత్ర



**పరకాల, అక్టోబర్ 03, (ప్రజా జ్యోతి):** పరకాల పట్టణంలో శుక్రవారం రోజున దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శోభాయాత్ర నిర్వహించారు. పరకాల పట్టణంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీకుంకుమేశ్వర దేవస్థానం పూజారి కోమాళ్ళపల్లి నాగభూషణశర్మ వేదపండితులు సంపత్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. 11 రోజులుగా అమ్మవారు విశేష పూజలు అందుకున్నారు. శోభాయాత్రలో భవాని దీక్షా దారులు, ఆలయ చైర్మన్ రాజేశ్వరరావు కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పద్మశాలీల అభివృద్ధికి చేనేత ఉద్యమం ప్రారంభించిన గుంటక నరసయ్య

**పాలకుర్తి అక్టోబర్ 03/ ప్రజా జ్యోతి /** పద్మశాలీల అభివృద్ధి కోసం చేనేత ఉద్యమం ప్రారంభించిన గుంటుక నరసయ్యని కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారం సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో గుంటక నరసయ్య పంతులు 122 వ జయంతి పురస్కరించుకొని శుక్రవారం వారి



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పెనుగొండ రమేష్, కోపా జిల్లా కార్యదర్శి చిదురాల ఎల్లయ్య తో మేడారం సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ పద్మశాలీల అభివృద్ధి కోసం నైజాం ప్రభుత్వం పద్మశాలీలను వెట్టి చాకిరి చేయిస్తున్నారని, వారి కష్ట నివారణకు చేనేత ఉద్యమం ప్రారంభించిన మహా నాయకుడు గుంటక నరసయ్య అని తెలిపారు. బొంబాయి, సోలాపూర్, అమ్మద్ నగర్,సూరత్ లో నివసిస్తున్న పద్మశాలీల కోసం ఆయా ప్రభుత్వాలతో చర్చించి తెలుగు పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా సేవలందించి, నైజాం రాష్ట్ర పద్మశాలి యువజన సంఘమును స్థాపించి యువతను ఏకం చేశారని వివర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షుడిగా పద్మశాలీలకు సేవలు చేశారని అన్నారు. 1946 లో హైదరాబాద్ నారాయణగూడ పద్మశాలి భవన్ కొనుగోలు సమయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ కలసి పనిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిదురాల మార్కండేయ, మండల ప్రధాన కార్యదర్శి చిలుకమారి సోమేశ్వర్, పెనుగొండ వెంకటేశ్వర్లు, చిలుకమారి ఉప్పలయ్య, ఎనగందుల శ్రీనివాస్, చిలుకమారి వరప్రసాద్, మార్గం సతీష్, చిలుకమారి శ్రీధర్, వల్లాల గౌరయ్య, చిదురాల దేవేందర్, చిలుకమారి ఆంజనేయులు, వసంత్, శివసాయి లు తదితరులు పాల్గొన్నారు.

## మిల్స్ కాలనీ ఎస్సై శ్రీకాంత్ పై వేటు

**వరంగల్ సిటీ, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి):** వరంగల్ సబ్ డివిజన్ పరిధిలోని మిల్స్ కాలనీ ఎస్సై శ్రీకాంత్ పై సస్పెన్షన్ వేటు పడింది. నెల రోజుల క్రితం విధి నిర్వహణలో భాగంగా వరంగల్ ఫోర్ట్ లో గల రెడ్ బకెట్ బిర్యానీ నిర్వాహకుడు మాదిగ సామాజివర్గానికి చెందిన నంద్రు శేఖర్, అతని తల్లి మరియమ్మపై చేయి చేసుకొని అసభ్యంగా



ప్రవర్తించాడు. దీంతో ఎస్సై పై మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో ఘటనపై సిపి విచారణకు ఆదేశాలు జారీ చేశారు. విచారణలో కులం పేరుతో దూషించాడనే నిర్ధారణ కాగా మిల్స్ కాలనీ ఎస్సై శ్రీకాంత్ ను వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు చేశారు.

# మూలాలు మర్చిపోతే భవిష్యత్ ఉండదు

- సనాతన ధర్మం శాశ్వతం
- దేశం,సర్వమతాలను ప్రతీఒక్కరూ గౌరవించాలి
- ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, భగవద్గీత ప్రచారకులు శ్రీ రాధా మనోహర్ దాస్ స్వామి
- దసరా రోజు అన్ని కుటుంబాలను ఒకేచోట కలపడం అభినందనీయం : జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్య లాల్
- ములుగులో వైభవంగా రావణాసురవధ కార్యక్రమం



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** భారతీయమూలాలను మర్చిపోతే భవిష్యత్? ఉండదని,యుగాలు మారినా సనాతన ధర్మం శాశ్వతమని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త,భగవద్గీత ప్రచారకులు రాధామనోహర్? దాస్? స్వామి అన్నారు. భారతదేశంతోపాటు సర్వ మతాలను ప్రతీ ఒక్కరూ గౌరవించాలని పిలుపు నిచ్చారు.ధర్మజాగరణ ఉత్సవ సమితి అధ్యక్షుడు గంద్రకోట కుమార్? ఆధ్వర్యంలో విజయ దశమిని పురస్కరించుకొని నిర్వహించిన రావణాసుర వధ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. కూచిపూడి నృత్యాలు, జానపద గీతాలు,దేశభక్తి,సినీగీతాలు,మిమిక్రీతోప్రదర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా హాజరైన రాధామనో హర్? స్వామిమాట్లాడుతూ..చెడుపైమంచిసాధించినవిజయానికి,పదిదుర్గునాలుమనోలో నుండి పారద్రోల డానికి రావణాసురవధ కార్యక్రమాన్నినిర్వహిస్తున్నామన్నారు.అధర్మంపైధర్మం,అసత్యంపై సత్యం,తప్పుపై ఒప్పు విజయం సాధించిందని అన్నారు.సనాతన ధర్మంలో అందరూ బాగుండాలని కోరకుంటామని స్పష్టం చేశారు.తెలంగాణరాష్ట్రవ్యాప్తంగాసద్దుల బతుకమ్మ,విజయదశమి లాంటిపండుగలుప్రత్యేకతనుసంతరించుకుంటున్నాయన్నారు.దేశం కోసం,ధర్మం కోసం యువత పాటుపడాలని,భారత దేశ ఔన్నత్యాన్ని దెబ్బతీసేవారి ని వదిలేదిలేదన్నారు.ప్రతీ ఒక్కరూ శారీరక,మానసిక,ఆర్థిక,ఆధ్మాత్మిక,సామాజిక,రాజకీయ ఎదుగుదల సాధించాలని పిలుపునిచ్చారు.- **వందేళ్ల ఆర్?ఎస్?ఎస్:** ప్రపంచంలోనే భారత దేశాన్ని గొప్పస్థానంలో నిలబెట్టిన మహనీయులను నిర్మాణం చేసిన రాష్ట్రీయ స్వయం సేవక్? సంఘ్? (ఆర్?ఎస్?ఎస్)?వందేళ్ల పండుగను జరుపుకుటోందని తెలిపారు.స్వాతంత్ర్య సమరయోధులు లాల్? బహదూర్? శాస్త్రి,మహాత్మా గాంధీ,అల్లూరి సీతారామ రాజు,టంగుటూరి ప్రకాశం పంతులు,చాకలి ఐలమ్మ, కొమురం భీం,రాణీ రుద్రమ దేవి,ఝాన్సీలక్ష్మీబాయి, అబ్దుల్ కలాం,బిస్మిల్లా ఖాన్ తదితర నేతలు పుట్టిన దేశంలో మనం ఉన్నామని, వారి వలెమనచరిత్రకూడాగొప్పగాచెప్పుకునేలాజీవించాలన్నారు.స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని,విమర్శలు చేసే విదేశీయులకు భారతదేశఖ్యాతి,ఐక్యతను చాటాలని సూచించారు.భారతదేశంలో సెక్యులరిజం అనే పదం కేవలం ఒక వర్గానికి మాత్రమే అమలవుతోందని విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ గడ్డపై రాముడిని చూసిన రామదాసు పుట్టిన గడ్డపై మనం ఉన్నామని అన్నారు.యువత కాలక్షేపం చేయకుండా దేశం కోసం, ధర్మం కోసం,సమాజం కోసం పాటు పడాలని,అందుకు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరూ భగవద్గీతను చదవాలని,దాని ద్వారా పిల్లలు సంస్కారవంతులు గా తీర్చిదిద్దబడతారని, ధర్మాన్ని గౌరవించే ప్రతీ ఒక్కరిని మనం కూడా గౌరవించాల్సిందేనని రాధా మనోహర్ జీ స్పష్టం చేశారు.

**వందలమందిని ఒక్కచోట చేర్చి పండుగ జరపడం విశేషం : ములుగు సీనియర్? సివిల్ జడ్జి కన్నయ్యలాల్?** ములుగు జిల్లా కేంద్రంలో దసరా సందర్భంగా నిర్వహించిన రావణాసుర వధ కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుందని,పండుగ పూట ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేలాదిమంది కుటుంబాలను ఒకేచోట చేర్చి పండుగ జరుపు కోవడం సంతోషకరమని ములుగు కోర్టు సీనియర్? సివిల్? జడ్జి కన్నయ్యలాల్? అన్నారు. ధర్మం కోసం చేసే కార్యక్రమాల్లో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మంచి కోసం చేసే ప్రతీ పనిలో తాను పాలుపంచుకుంటా నని పేర్కొన్నారు.ఈ సదర్భంగా ఏర్పాటుచేసినసాంస్కృతికకార్యక్రమాలతోపాటుమల్లెపందిరి,నాగుపాముబుసలుకొట్టుటతదితరకార్యక్రమాలుఅలరించాయి.అనంతరం రాధా మనోహరదాస్ స్వామి,సీనియర్? సివిల్? జడ్జి తదితరులు రావణాసుర బొమ్మకు నిప్పుపెట్టారు.ఈ కార్యక్రమంలో స్వాగత నిర్మాణ సమితి సభ్యులు కన్నోజు సునీల్?,చెలుమల్ల రాజేందర్?,రైస్? మిల్లర్స్? అసోసియేషన్? జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్, సుంకరి రవీందర్?,గంగిశెట్టి శ్రీనివాస్?,పెట్టెం రాజు, ఇమ్మడి రమేష్?,వాంకుడోత్ జ్యోతి,కర్ర రాజేందర్? రెడ్డి, కొత్తపల్లి బాబురావు,కొము రవెల్లి హరినాథ్?,గంద్రకోట రవీందర్?,సానికొమ్ము వినీత్ రెడ్డి,తోకల నందన్?, పెట్టెం రాజేందర్?,ఎలగందుల మోహన్?,రుద్రోజు ఆనందా చారి,రాము,సిరికొండ వెంకన్న,నల్లా దిలీప్?,గౌతం, ఏర్ల వెంకన్న,బానోత్ సందీప్?,కొండి రవీందర్?,చల్లగొండ పద్మాకర్? రెడ్డి,బద్ధం సుదర్శన్? రెడ్డి,నూక శివ శంకర్?,గంద్రత్ శ్రీధర్, సముద్రాల రఘు,సినీ గేయ రచయిత పూర్ణాచారి, ఉత్సవ కమిటీ సభ్యులు గందె రాజు,దిడ్డి రాజు కుమార్?,అనుముల సురేష్?,, కోడిపాక మహేందర్?,నూనె శ్రీనాథ్?, సిద్దూ,బాషబోయిన మహేందర్?,మేకల సంపత్?, ఆర్?.శివాజీ,చంటి,ఎ.శ్రీహరి, గణేష్? లాల్?,చంద్రారెడ్డి, కారుపోతుల తేజస్విని, గంద్రకోట విష్ణు తదితరులు పాల్గొన్నారు.



# యువశక్తి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో రావణ వధ

**రాయపర్తి అక్టోబర్ 3 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో గురువారం.దసరా పండుగ ఉత్సవాలలో భాగంగాయువశక్తి యూత్ క్లబ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రావణ దహన కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస



మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, ఐత రవి స్థానిక నాయకులు, యువశక్తి యూత్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# 'అలాయ్ బలాయ్' తో ఆత్మీయుడు అందరివాడు మన దత్తన్న

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 03(ప్రజాజ్యోతి):** బిజెపి అత్యంత సీనియర్ నేత,అనేక మంది కార్యకర్తలకు స్ఫూర్తి ప్రదాత, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ దత్తాత్రేయ అనగానే రెండు పండుగలు గుర్తొస్తాయి. ఒకటి హెూలీ, రెండోది అలయ్ బలయ్. హెూలీ పండుగను దత్తాత్రేయ చాలా గొప్పగా



నిర్వహిస్తారు. ఢిల్లీకి రాజైనా తల్లికి బిడ్డే అన్నట్లు కేంద్రమంత్రి అయినా, గవర్నర్ అయినా, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాలనే ఉద్దేశంతో 20 సంవత్సరాలుగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్నారు. మనుషుల మధ్య స్నేహం పెరగడానికి ఈ కార్యక్రమం చేస్తున్నారు. ప్రజల మధ్య అంతరాలు తగ్గించి సమాజాన్ని సంఘటితం చేయడం కోసం ఆయన కృషి చేస్తున్నారు. ఈ సంస్కృతి రాబోయే తరాలకు స్ఫూర్తి. దత్తాత్రేయ గారు చూపిన బాటలో అందరూ నడవాలని కోరారు.

# అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది

**ఇంటింటికి బాకీ కార్డులు పంపిణీ చేయాలి.**

**బాకీ కార్డు విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.**

**నల్లబెల్లి/ అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి):** దసరా పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బాకీ కార్డు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలకు బాకీ పడిందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు 100 రోజుల్లోనే 6 గ్యారంటీలు, 420 హామీలను నెరవేర్చుతామని చెప్పినా, 700 రోజులు గడిచిన ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేకపోయిందని అన్నారు.రైతులు, కూలీలు, మహిళలు, యువత, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని అన్నారు.రైతులకు సంపూర్ణ రుణమాఫీ చేయకపోవడం, రైతు భరోసా తగ్గించడం, వడ్ల ధాన్యం కొరకు బోనస్ ఇవ్వకపోవడం కాంగ్రెస్ వైఫల్యాలని ఎత్తి చూపారు.యూరియా కొరతతో రైతులు, కుటుంబాలు నెలల తరబడి లైన్లలో నిలబడ్డ ప్రభుత్వం ఎలాంటి చర్యలు




తీసుకోలేదని అన్నారు. ఫలితంగా పంట దిగుబడులు తగ్గి రైతులు భారీ నష్టాలు చవిచూశారని గుర్తుచేశారు.పంట నష్టానికి ఎకరాకు రూ.25,000 ఇవ్వాలని చేసిన తీవ్ర ఉద్యమాలు, ధర్నాలు పట్టించుకోవడం జరగకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ:నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామం, మున్సిపాలిటీ, మండల కేంద్రములలో ఇంటింటికీ బాకీ కార్డ్స్ పంపిణీ చేయాలని సూచించారు.కార్డులు ఇవ్వడం క్రమంలో తీసిన ఫొటోలు, సెల్ఫీలు తప్పనిసరిగా సోషల్ మీడియా వేదికలలో అప్‌లోడ్ చేయాలని పిలుపునిచ్చారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ నాయకులకు బాకీ కార్డులు చూపించి హామీలను నిలదీయాలని కోరారు.ఈ బాకీ కార్డులను కాంగ్రెస్ నాయకుల ప్రచారాన్ని తిప్పికొట్టే బ్రహ్మాస్త్రంగా వినియోగించుకోవాలని సూచించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలి

**మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్**

**పాలకుర్తి అక్టోబర్ 03/ ప్రజా జ్యోతి/** స్థానిక సంస్థల ఎన్నికలలో కార్యకర్తలు ఐక్యతగా పనిచేసి బిఆర్ఎస్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ తెలిపారు.శుక్రవారం మండలం లోని వల్మిడీ గ్రామంలో ఎంపిటిసి క్లస్టర్ కార్యకర్తల సమావేశంలో పసునూరి నవీన్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో వల్మిడీ దేవస్థానంను చరిత్రలో నిలిచే విధంగా అభివృద్ధి చేసిన ఘనత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కె దక్కిందని తెలిపారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో



ప్రజలు విసుకు చెందారని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మోసం చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలంటే బిఆర్ఎస్ కార్యకర్తలు ఐక్యతతో పనిచేసి బిఆర్ఎస్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల జై హింద్, పంగ సైదులు, నీరటి సోమన్న, కత్తి సైదులు, తాళ్ల సోమ నారాయణ, భీమన్న, మధు, సుధాకర్, మల్లయ్య, రాములు, వెంకటయ్య, సోమశేఖర్, నరేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వనాధ కాలనీలో ఘనంగా విజయదశమి వేడుకలు

**వరంగల్ సిటీ, అక్టోబర్ 03(ప్రజాజ్యోతి):** నగరంలోని 41వ డివిజన్ శంభునిపేట విశ్వనాథ్ కాలనీలో గల శ్రీ అభయాంజనేయ స్వామి ప్రాంగణంలో అభయాంజనేయ స్వామి కమిటీ ఆధ్వర్యంలో విజయదశమి (దసరా) వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి జాగర్లపూడి కోటయ్య శర్మ సంప్రదాయబద్ధంగా జమ్మి పూజ నిర్వహించి దాని ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు.అదేవిధంగా లక్ష్మీదేవి గణపతి యూత్ ఆధ్వర్యంలో రావణాసుర ప్రతిమను ఏర్పాటుచేసి దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మరియు బిజెపి రాష్ట్ర



కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్, స్థానిక కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి, 39వ డివిజన్ కార్పొరేటర్ సిద్ధం రాజు, ఆలయ చైర్మన్ కర్నె రవీందర్, బిజెపి సీనియర్ నాయకులు సిద్ధం నరేష్, ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ, రుక్మాచారి, వాసుదేవ్, రవికుమార్, కాలనీ పెద్దలు బిల్లా ప్రభాకర్, పాలకొండ సురేష్, కత్తి ఎల్లా గౌడ్, వలపదాస్ కృష్ణ, జగన్నాథం, దేవేందర్, శ్రీనివాస్, సుభాష్, మండల పరుషరాములు, తాళ్లపెల్లి అర్జున్ గౌడ్, శేర్ల అనిల్ కుమార్, మండల నరసింహా, గోపి, అశోక్ చారి తదితరులు పాల్గొన్నారు.

# చుక్క ఆగలే ముక్క ఆగలే

**దసరా సంబరాలు, గాంధీ జయంతి, రావణాసుర వధ**





**నెక్కొండ అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి):** గాంధీ జయంతి, దసరా పండుగలు ఒకే రోజున రావడంతో నెక్కొండ మండల వ్యాప్తంగా ప్రజలు సంబరాల్లో మునిగిపోయారు. అక్టోబర్ 2న దేశమంతటా మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సెలవు ప్రకటించినప్పటికీ, దసరా పండుగ ఆ రోజునే ఉండటంతో ఇక్కడ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ, సంప్రదాయ పండుగ అయిన దసరాను ఉత్సాహంగా జరుపుకోవడంలో ప్రజలు వెనకాడలేదు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోనూ దసరా సంబరాలు అంబరాన్ని తాకాయి. విజయదశమి వేడుకల్లో భాగంగా, సాయంత్రం రావణాసుర వధ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు జనం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రావణుడి దిష్టిబొమ్మను దహనం చేయడంతో పండుగ సంబరాలు పతాక స్థాయికి చేరుకున్నాయి. మరోవైపు, గాంధీ జయంతి సందర్భంగా వైన్ షాపులు బంద్ అయినప్పటికీ, దసరా పండుగ ఉత్సాహం ముందు ఆ నిబంధనలు పనిచేయలేదు. బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు మద్యాన్ని విక్రయించడంతో సామాన్య ప్రజల జేబుకు చిల్లు పడింది. అక్రమ మద్యం విక్రయాలు జోరుగా సాగాయి. గ్రామాల్లో పండుగ కోలాహలం నెలకొంది. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ, ప్రజలు స్వచ్ఛందంగా, సంతోషంగా పండుగను జరుపుకోవడం విశేషం. ఈ సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.చుక్కా ఆగకుండా, ముక్కా ఆగకుండా నెక్కొండ ప్రజలు ఈ సంవత్సరం దసరా పండుగను ఉల్లాసంగా, ఉత్సవభరితంగా జరుపుకున్నారు.

# యువ నాయకుని పై ప్రజల విశ్వాసం

**ప్రజాధరణలో మొదటి స్థానంలో ఆ నాయకుని పేరు**

**పార్టీ ఏ సీటు కేటాయించినా దుస్సపోనున్న కట్కం అశోక్**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీలో క్రియ శీలకంగా తనకంటూ ప్రజాధరణ పొందిన నాయకునిగా పార్టీలో ఇప్పటివరకు కల్మషం లేని వ్యక్తిగా ప్రజాధర్లలో తనకంటూ స్థానాన్ని సాధించుకున్న బెగులూర్ గ్రామానికి చెందిన కట్కం అశోక్ ప్రజల మన్నలు పొందే విధంగా ఉన్నాయని అదే కాకుండా మహాదేవపూర్ ఎంపీపీ, జెడ్పిటిసి,బీసీ రిజర్వుడు కావడంతో తన భవిష్యత్ ను పరీక్షించుకునే సమయం ఆసన్నం అయిందని తను ఇప్పటికే ప్రజల నాయకుడిగా మన్ననలు పొంది ముందుకు సాగుతున్న ఆ యువ నాయకుడి పేరు మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారడం తో మరింతగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో తనకున్న అభిమానులను కలుపుకొని పోయే విధంగా ముందుకు సాగుతున్న ఆ నాయకుడు ప్రజల ఆదరణ పొందే విధంగా అదే రీతిలో దూసుకుపోవడం అంతట తన పేరే వినిపించడంతో పార్టీ తనకు ఏ స్థానాన్ని కేటాయించిన తన గెలుపుకు మరి ఎవరు అడ్డు లేరన్న విధంగా క్రియాశీలకంగా పావులు కలుపుతున్నారని గుసగుసలు పార్టీని నమ్ముకుని కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆ నాయకుడి కి పార్టీ పెద్దలు అండదండలు ఉంటాయని ప్రజల్లో వినిపిస్తున్న వినికిడి ఏదేమైనాప్పటికీ మండల కేంద్రంలో కల్మషం లేకుండా అందరితో కలవల్పుగా సౌమ్యుడు గా గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు కటకం అశోక్ కు ప్రజల అండదండలు ఉంటాయనేది వస్తావ పరిస్థితులు ఇకపోతే వారం రోజుల్లో పార్టీ పెద్దలు నిర్ణయం తీసుకొనే వరకు వేచి చూడాల్సిందే



# రంగశాయిపేటలో ఘనంగా రావణవధ వేడుకలు

**- రావణ ప్రతిమకు నిప్పంటించిన మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి**



**వరంగల్ సిటీ, అక్టోబరు 03(ప్రజాజ్యోతి):** రావణవద ఉత్సవాన్ని రాష్ట్రంలో ఉర్సు రంగలీల మైదానం తర్వాత పెద్దఎత్తున రంగశాయిపేట లోనే అంత ఘనంగా నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ అన్నారు. గురువారం విజయదశమి రోజున సాయంత్రం రంగశాయిపేటలోని మహంకాళి గుడి ఆవరణలో దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన రావణవధ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామంత్రి కొండా సురేఖ, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి లు హాజరై రావణ ప్రతిమకు నిప్పంటించారు. ఈ కార్యక్రమాలకు ముందు ఉత్సవ సమితి వారు కరుణాకర్ బృందంతో ఏర్పాటు చేసిన ఆర్కెస్ట్రా ప్రోగ్రాంతో పాటు మిరుమిట్లు గొలిపే బాణాసంచాలను కాల్చడం వలన ఈ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొన్నది. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఈ ప్రాంతమంతా కిక్కిరిసి పోయినది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఈ రావణవధ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించినందుకు దసరా ఉత్సవ సమితి వారిని అభినందిస్తున్నానని అన్నారు. విజయదశమి రోజున ప్రజలంతా ముందుగా జమ్మి పూజలు చేసుకుని దసరా పండుగను నిర్వహించుకోవడం మన సాంప్రదాయమని అన్నారు. దసరా పండుగ రోజున పాలపిట్టలను దర్శించుకోవడం కూడా మన సాంప్రదాయాలలో భాగమని ఇప్పుడు అవి కనుమరుగవుతున్నాయని, రాబోయే రోజులలో పాలపిట్టలను పెంచే విధంగా వన్యప్రాణుల సంరక్షణ వారు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విజయదశమి రోజు నుండి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వారికి అన్ని విజయాలు చేకూరాలని కోరుకుంటు ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఆనాడు రావణుడు సీతను అపహరించి చేస్తున్న ఆగడాలను అరికట్టడానికి శ్రీరాముడు రావణుడిని సంహరించారని అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయాన్ని విజయదశమి పండుగగా జరుపుకుంటున్నామని అన్నారు. రంగసాయిపేటలో ఇంత పెద్ద ఎత్తున రావణవద కార్యక్రమాన్ని గత 41 సంవత్సరములుగా నిర్వహిస్తున్నందుకు ఉత్సవ సమితి వారిని అభినందిస్తున్నానని ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమానికి మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా లైటింగ్ సౌకర్యంతో పాటు ఇతర ఏర్పాట్లు చేస్తున్నామని ఈ సంవత్సరం కొత్తగా ఎల్ఈడి స్క్రీన్ లను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ మాట్లాడుతూ స్థానిక పెద్దలందరి సహకారంతో ఈ రావణవద కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు ఇతర డిపార్ట్మెంట్ల ద్వారా అన్ని ఏర్పాట్లు చేయించినందులకు మంత్రి కొండా సురేఖ మేయర్ గుండు సుధారాణి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ మాట్లాడుతూ ఈ రావణవధ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ముందు ముందు కూడా ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన, 41 వడివిజన్ కార్పొరేటర్ పోషాల పద్మ, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, నాయకులు మంతెన సునీత, మీసాల ప్రకాష్, దసరా ఉత్సవ సమితి ప్రతినిధులు ముత్తినేని రామమూర్తి, కొక్కొండ భాస్కర్, పరికిపండ్ల రాజేశ్వర్, మండల లక్ష్మయ్య, బివి రామకృష్ణ ప్రసాద్, డాక్టర్ కోట శ్రీధర్ కుమార్, మడుపోజు రామ్మూర్తి, శంకేసి వెంకటేశ్వర్లు, భక్కి వంశీ, బజ్జూరి వీరేశం, పాకాల మనోహర్, డాక్టర్ రేణికుంట్ల ప్రవీణ్ కుమార్, ఏలుగు అశోక్, పస్తం బిక్షపతి, పాకాల రాజేందర్, కంచ రమేష్, గుండు నవీన్ కుమార్, వంగరి శ్రీనివాస్, ఆడెపు రఘు, దేవునురి వెంకటేశ్వర్లు, కన్నబోయిన కుమార్, అల్లం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



# చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతమే దసరా

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 03, (ప్రజా జ్యోతి):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ 46, 64 డివిజన్ల పరిధిలోని మడికొండ రంగలీల మైదానం నందు దసరా ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 12వ రావణాసుధ వధ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,తెలంగాణ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే, చైర్మన్ లకు శాలువా కప్పి షీల్డ్ ప్రధానం చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఈ దసరా మీ జీవితంలో పూర్తి ఆనందాన్ని, విజయాన్ని అందించాలని అలాగే పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతం. అందరిపై దుర్గామాత ఆశీస్సులు ఉండాలని మన ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలందరికీ పేద ప్రజల సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి పేరుపేరునా దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు నిర్వాహకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# నివాళులర్పించిన చల్లా ధర్మారెడ్డి



**నడికూడ, అక్టోబర్ 03, (ప్రజా జ్యోతి):** నడికుడ మండలం ధర్మారం గ్రామంలో ఇటీవలే మృతిచెందిన ఇంటి సుధేష్ణ దేవి కుటుంబాన్ని శుక్రవారం రోజున పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# అంబరాన్నంటిన దసరా సంబరాలు

- రంగలీల మైదానంలో 66 అడుగుల రావణ ప్రతిమ దహనం
- ఆకట్టుకున్న బాణాసంచా వెలుగులు, సాంస్కృతిక కార్యక్రమాలు
- వేలాదిగా వచ్చిన ప్రజలతో కిక్కిరిసిన రంగలీలా మైదానం
- వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొండ సురేఖ, శాసనమండలి ఉపసభాపతి బండ ప్రకాష్, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహాత్ బాజ్ పాయి





**వరంగల్‌సిటీ, అక్టోబర్03 (ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలోని కరీమాబాద్ ఉర్సు గుట్ట రంగలీలా మైదానంలో గురువారం సాయంత్రం నిర్వహించిన రావణ వధ దసరా సంబరాలు అంబరాన్నంటాయి. వేలాదిగా తరలివచ్చిన ప్రజలతో రంగలీల మైదానం నిండిపోయింది. మైసూరు తర్వాత దేశంలోనే అత్యంత వైభవోపేతంగా రంగలీల మైదానంలో రావణ వధ ఉత్సవం జరుగుతుంది. ఈ వేడుకకు చుట్టుపక్కల జిల్లాల నుండి సైతం భక్తులు ఎక్కువ సంఖ్యలో తరలివస్తుంటారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా హాజరైన శాసనమండలి ఉపాసభాపతి బండ ప్రకాష్, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ సారయ్య, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డిసిపి సలిమాలతో కలసి రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ ఆటోమెటిక్ స్విచ్ ఆన్ చేసి, రావణ వధ, దసరా వేడుకలను ప్రారంభించారు. దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు, ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, ట్రస్ట్ చైర్మన్ వంగరి కోటేశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పది తలలతో కూడిన 66 అడుగుల రావణ ప్రతిమ దహన ఘట్టం నేత్రపర్వంగా జరిగింది. మిరుమిట్ల గొలుపే వెలుగుల్లో బాణసంచా పేలుళ్లతో ఆ ప్రాంగణమంతా మార్మోగింది. అంతకుముందు కరీమాబాద్ రామస్వామి గుడి నుండి సీతారామాంజనేయ, లక్ష్మణుడి విగ్రహాలను రథంపై ప్రతిష్టించి వేలాది మంది వెంటరాగా, కోలాటం డప్పు చప్పుళ్ళు, వాయిద్యాలు భజనలు నృత్యాల నడుమ రంగలీల మైదానికి చేరుకున్నారు. అనంతరం జమ్మి పూజ, పాలపిట్ట దర్శనం నిర్వహించారు. వేడుకల్లో పేరిణి శివతాండవం, కూచిపూడి నృత్యాలు, విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, రాణిరుద్రమ్మ, జానపద గేయాలు తెలంగాణ ఆటపాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. యువతి యువకులు కేరింతలు కొడుతూ సంబరాల్లో మునిగితేలారు. చెడుపై విజయం సాధించిన రోజునే ప్రజలు విజయదశమిగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ అన్నారు. వేడుకలకు ప్రారంభించిన మంత్రి దసరా విశిష్టతను గురించి కులంకశంగా వివరించారు. రంగలీలా మైదానంలో భక్తుల సౌకర్యార్థం జిల్లా యంత్రాంగం, గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయడంపై మంత్రి ధన్యవాదాలు తెలిపారు. నగర నలుమూలల నుండి వచ్చిన ప్రజలకు ఈ సందర్భంగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి, నగర మేయర్ తో కలసి రంగశాయిపేట, కొత్తవాడ, తోట మైదానం ఆప్రాంతాలలో జరిగిన సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మరుపల్ల రవి, పోశాల పద్మ, ముష్కమల్ల అరుణ, జలగం అనిత, స్థానిక ప్రజాప్రతినిధులు, జిడబ్ల్యూఎంసీ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

